Fri, 28 Jul-17; Eenadu - Hyderabad; Size : 90  sq.cm.; Circulation:-; Page : 8

# రిలయన్స్ కేపిటల్ లాభంలో 15% వృద్ధి

**ముంబయి:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రిలయన్స్ కేపిటల్ ఏకీకృత నికర లాభం 15% పెరిగి రూ.238 కోట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో రూ.207 కోట్ల నికర లాభాన్ని కంపెనీ ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ.3,663 కోట్ల నుంచి రూ.4,857 కోట్లకు పెరిగింది. 2017 జూన్ 30 నాటికి కంపెనీ నికర విలువ 7 శాతం పెరిగి రూ.16,777 కోట్లకు చేరింది. మొత్తం ఆస్తులు కూడా 26 శాతం వృద్ధితో రూ.87,475 కోట్లుగా నమోదైంది. వ్యయాలు ఏడాదిక్రితం నమోదైన రూ.2630 కోట్లతో పోలిస్తే పెరిగి రూ.3540 కోట్లకు చేరాయి. ఇందులో రుణ వ్యయాలు రూ.960 కోట్లు. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంతో పోలిస్తే 35% పెరిగాయి. పన్నుల వ్యయాలు కూడా రూ.7.9 కోట్ల నుంచి రూ.8.5 కోట్లకు పెరిగాయి. కంపెనీ అనుబంధ సంస్థ రిలయన్స్ నిప్పో లైఫ్ అసెట్ మేనేజ్‌మెంట్ ఆదాయం 23 శాతం పెరిగి రూ.150 కోట్లకు చేరింది. రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ రూ.65 కోట్ల లాభాన్ని ఆర్జించింది.

బీఎస్ఈలో షేరు 0.6% పెరిగి రూ.659.50 వద్ద ముగిసింది.